TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 113 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.17.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం.. పాల్గొన్న తెలుగు రాష్ట్రాల సీఎంలు



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపక అధినేత రామోజీరావు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు మురళీమోహన్, బ్రహ్మానందం తదితరులు హాజరయ్యారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ–సంస్కృతి, యూత్ ఐకాన్, మహిళా సాధికారత వంటి ఏడు రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఈ వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. రామోజీరావు స్ఫూర్తిని కొనసాగిస్తూ వివిధ రంగాల్లో అద్భుతమైన కృషి చేసిన వారిని ఈ పురస్కారాలతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కపక్కనే ఆసీనులై నవ్వుతూ మాట్లాడుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరు నేతలు నవ్వులు చిందిస్తూ ముచ్చటించుకుంటున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

## మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్







అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఖానాపూర్ పట్టణంలోని పలు వార్డులలో ఈరోజు ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి వార్డులలో మిషన్ భగీరథ నీటి సమస్యలు మరియు పారిశుద్ధ్య సమస్యలను అడిగి తెలుసుకున్న లి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీ అధికారులకు లేదా మా నాయకులకు తెలియజేయాలని అన్నారు వారి వెంట ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం , పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ నాయకులు షౌకత్ పాషా , జన్నరపు శంకర్ , తూము చరణ్ , తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు కూడా క్రీమిలేయర్ ఉండాలి: బీఆర్ గవాయ్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక వైద్య శస్త్రచికిత్సలపై అవగాహన అవసరం



బంజారాహిల్స్ :అమృత్ తెలంగాణ: న్యూరో–స్పైనల్ శస్త్రచికిత్స రంగంలో ఆధునిక సాంకేతిక పద్ధతులపై వైద్యులకు అవగాహన ఉండటం అత్యంత కీలకమని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. నిమ్స్, అసోసియేషన్ ఫర్ న్యూరో–స్పైనల్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఎమర్జెన్సీ భవనంలోని ట్రామా ఆడిటోరియంలో ''యూనిలాటరల్ బయో పోర్టల్ స్పైనల్ ఎండోస్కోపీకోర్స్ –క్యాడేవరిక్ వర్క్‌షాప్ అండ్ సర్జికల్ ప్రిసెప్టర్‌షిప్'' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నిమ్స్ సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షత వహించగా డైరెక్టర్ బీరప్ప జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. నేడు వైద్యరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా న్యూరో–స్పైనల్ సర్జరీలో నూతన సాంకేతి కతలను పరిచయం చేసి వైద్యులకు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లా డుతూ.. ఆధునిక మినిమల్లి ఇన్వేసివ్ వెన్నెముక శస్త్రచికిత్సలో ఉపయోగించే బైపోర్టల్ టెక్నిక్ ద్వారా కేవలం రెండు చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం ఉంటుందన్నారు. వేగంగా కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. క్యాడేవరిక్ వర్క్‌షాప్‌లో వైద్యులు స్వయంగా మృతదేహాలపై ప్రాక్టికల్ శిక్షణ పొందినట్టు చెప్పారు. దీని ద్వారా వెన్నెముక నిర్మాణం, నరాల వ్యవస్థ, శస్త్రచికిత్స పద్ధతులపై లోతైన అవగాహన లభించినట్టు తెలిపారు. సర్జికల్ ప్రిసెప్టర్‌షిప్ సెషన్‌లో అనుభవజ్ఞులైన నిపుణు లు లైవ్ సర్జరీ ప్రదర్శనలు చేసి, పార్టిసిపెంట్లకు మార్గదర్శకత్వం అందించారు. దీని ద్వారా వైద్యులు తాజా శస్త్రచికి త్స పద్ధతులను ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం లభించిం ది. ఈ శిక్షణ కార్యక్రమం వైద్యుల నైపుణ్యాలను పెంపొం దించి, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలందిం చడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా.సుచంద భట్టాచార్య, డా.వంశీకృష్ణ యెర్రమేని, డా. డి.రాజారెడ్డి, న్యూరో సర్జరీ వైద్యులు పాల్గొన్నారు.

## చేపల స్టోరేజ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం



హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: హుస్నాబాద్‌లో మత్స్య సంపద అభివృద్ధి చెందేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చేపల మార్కెట్‌లో స్టోరేజ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మత్స్య, పశుసంవర్ధక శాఖమంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువులో రూ.5.17 లక్షల విలువ చేసే మూడు లక్షల చేపపిల్లలను మంత్రి పొన్నంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత చేపపిల్లల పంపిణీ ద్వారా ఎల్లమ్మ చెరువులో విడుదల చేసిన చేపపిల్లలతో 253 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ది చేకూరనుందన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 165 చెరువుల్లో 38.92 లక్షల ఉచిత చేపపిల్లలను విడుదల చేయనున్నామని, దీంతో 4,144 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్స్ అందించామని తెలిపారు. అంతేకాకుండా మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా రూ.5లక్షల బీమా ద్వారా బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్టు తెలిపారు. మత్స్యశాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.123 కోట్లు కేటాయించారనీ, అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్‌లో 84 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు, రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామన్నారు. గతంలో చేపపిల్లల పంపిణీలో అవకతవకలు జరిగాయనీ, ఈసారి అంతా పారదర్శకంగానే జరుగుతోందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గురుకులాల్లో మటన్, చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలపై చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హుస్నాబాద్‌లో టూరిజంను అభివృద్ధి చేస్తున్నామని, ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఈ ప్రాంతంలో అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న మోడ్రన్ చేపల మార్కెట్‌ను పూర్తిచేయాలని, వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని, గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మంత్రి వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి శ్రీహరి.. హుస్నాబాద్ పశువైద్యశాల ఆధునీకరణ, చేపల మార్కెట్, స్టోరేజ్ సెంటర్, పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. చేపల పంపిణీలో అవినీతికి తావులే కుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రుల మార్గదర్శకత్వంలో పారదర్శకంగా చేపపిల్లల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మెన్ నిర్మలా జయరాజ్, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన రాతి గని..శిథిలాల కింద 15 మంది కార్మికులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాతి గనిలో కార్మికులు పనిచేస్తుండగా.. ఒక్కసారిగా గని కూలిపోయింది. దీంతో శిథిలాల కింద చిక్కుకున్న 15 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఈ షాకింగ్ ఘటన ఉత్తర ప్రదేశ్‌లోని సొనభద్ర జిల్లాలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోగా.. మరో 15 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు. బిల్లీ మార్కుండి మైనింగ్ ప్రాంతంలోని ఓబ్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటన సంఘటన స్థలానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు రెండు ప్రైవేటు కంపెనీల రక్షక బృందాలు, ఓబ్రా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో ఎలక్ట్రిక్ కారు దగ్ధం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.

# దిలీప్ రెడ్డి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తున్న దృశ్యం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో ఆదివారం దిలీప్ రెడ్డి ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రత్యేక ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి సిబ్బంది కృషి కొనసాగాలని, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అక్క

## KGBV విద్యార్థులతో 24 గంటలు గడిపిన 'పోలీస్ అక్క' టీమ్‌లు

## - భద్రత నుంచి భవిష్యత్తువరకు తోడుగా

## సైబర్ అవగాహన నుండి యోగ వరకు - కేజీబీవీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

## విద్యార్థుల సమస్యలు దగ్గరుండి తెలుసుకున్న పోలీస్ అక్కలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తన వినూత్న ఆలోచనల మేరకు రూపొందిన "పోలీస్ అక్క" కార్యక్రమంలో భాగంగా, శనివారం రాత్రి అన్ని పోలీస్ అక్క టీమ్‌లు తమ తమ స్టేషన్ పరిధిలోని KGBV పాఠశాల పిల్లలతో కలిసి 24 గంటలు స్కూల్ లోనే గడపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు...

పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేశారు.

పిల్లలతో మమేకమై స్నేహపూర్వకంగా సమయం గడిపారు

మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై గురించి చెప్పడం జరిగింది.

చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ అందించారు.

వారి సమస్యలు, భవిష్యత్తు ఆశయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు

వారితో కలిసి చిరునవ్వులు పంచుతూ, మానవత్వాన్ని చాటారు.

ఉదయమే యోగ మరియు ఫిజికల్ ఎక్సర్సైజ్ లు నేర్పించటం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ..

"విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరిచే లక్ష్యంతో 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో నేరుగా సమయం గడిపే ఈ కార్యాచరణ ద్వారా,



వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. దీని ఫలితంగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, అలాగే వారిలో ఉండే భయభ్రాంతులు, అభద్రతా భావం క్రమంగా తొలగిపోతుంది" అని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపూరిత అబద్దాలతో ప్రతి ఇంట్లో సంక్షోభం నెలకొందని సోషల్ వర్కర్ నిజాముద్దీన్ పేర్కొన్నారు. ప్రజలు విసుకు చెంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నేడు బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు ఆదివారం ఏర్పాటు చేసిన బి ఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్రమంలో మాజీమంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానికులు టపాసులు పేలుస్తూ జోగు రామన్న కి శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు అదిలాబాద్ పట్టణంలోని 44వ వార్డు సంజీయ్ నగర్, బుక్తాపూర్, వడ్డెర కాలనీ, డాల్డా కంపెనీ ఏరియాలకు చెందిన మహిళలు యువకులు ఆటో డ్రైవర్స్ దాదాపు 300 మంది నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం బి ఆర్ఎస్ పార్టీలో చేరారు . మాజీ మంత్రి జోగు రామన్న బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి అభినందనలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధిలి "రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తప్పనిసరిగా పాటించాలి" ు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, సూచనల మేరకు ఈరోజు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు నిర్మల్ పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు. తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహనాలను ముందుగానే గుర్తించాలని,మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని,ఎవరైనా వాహన దారులు అకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల




పరిధిలోని ఎస్. హెచ్. ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహా సభ ను విజయవంతం చేయండి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మాలల హక్కుల సాధనకై ఈనెల 23 వ తారీఖున హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్ లో నిర్వహించబోయే మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు, ఈ సందర్భంగా ఆదివారం నిర్మల్ పట్టణంలోని టిఎన్జీవో భవనంలో రాత్రి 7 గంటలకు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చే వాల్ పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరించబడడం జరుగుతుందని తెలియజేశారు జిల్లా సీనియర్ నాయకులు బొడ్డు లక్ష్మణ్ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు హాజరవుతున్నందున జిల్లాలోని మాల మహానాడు మాల సంక్షేమ సంఘం మాల ఉద్యోగ సంఘం నాయకులు సంఘ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు ఎలుమల రాజేశ్వర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఏలుమల ప్రభాకర్, నిర్మల్ బుద్ధ విహార కమిటీ ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్ , ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులను అక్రమంగా తరలిస్తున్నవారిపై కేసు నమోదు

మహదేవపూర్ : మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ శివారులో ముగ్గురు అనుమానితులు పశువులను అక్రమంగా తరలిస్తున్నారని మహదేవపూర్ పోలీసులకు సమాచారం అందగా వెంటనే మహదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకోగా, అక్కడ కాటారం గ్రామం, దేవదుల గ్రామం కన్నాయిగూడెం మండలం మరియు బిట్టు పల్లి గ్రామం మంథనీ మండలం నకు చెందిన ముగ్గురు వ్యక్తులు పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకుని,వారి వద్ద నుండి ఒక వాహనం లో08 ఎద్దులు ఒక లేగ దూడ ను స్వాధీనం చేసుకోనైనది ,అట్టి ముగ్గురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# గృహప్రవేశం,వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఉట్నూర్: ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన నూతన గృహప్రవేశం కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా యజమాని ఇంద్రవెల్లి మండల ఎంఈఓ మానుకుమార్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో సౌఖ్యం, అభివృద్ధి కలగాలని కోరుకున్నారు. తరువాత ఉట్నూర్ మండల కేంద్రంలో జరిగిన ఇస్లావత్ వారి వివాహ మహోత్సవానికి సుగుణక్క హాజరయ్యారు. నూతన వధూవరులు శ్రీనివాస్ – మానస్వి జంటను ఆశీర్వదించి, వివాహ జీవితంలో ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమాల్లో నాగాపూర్ మాజీ సర్పంచ్ సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్, జ్ఞానేశ్వర్, వెంకటేష్,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ భీముషను అభినందించిన ఈటెల రాజేందర్ మరియు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ తెలంగాణ యాసలో పోలీస్ భీమేశ్ రచించిన స్వేచ్ఛకు సంకెళ్లు కవితా సంపుటిని మల్కాజిగిరి ఈటెల రాజేందర్ కు మరియు నిర్మల్ MLA ఎలేటి మహేశ్వర్ రెడ్డికి అందించారు, సామాజిక అంశాలపై తెలంగాణ యాసలో రాసినందున భీమేశ్ ను ఈటెల ఎలేటి అభినందించారు,

# హామీలేనా ఆచరణ లేదా..?

బెజ్జంకి ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి..నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మండలానికి తీరని అన్యాయం చేసిందని.. అధికారం చేపట్టాక వంద రోజుల్లో మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ వారి మాటలకే పరిమితం చేసుకుని ఆచరణ చేయకుండా మండల ప్రజలను వీళ్లు మోసం చేశారని కరీంనగర్ జిల్లా సాధన పోరాట సమితి సభ్యులు మండిపడ్డారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచార సభలో టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంయుక్తంగా మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీని విస్మరించిన తీరుపై ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్ జిల్లా పోరాట సమితి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తను ఇచ్చిన హామీని ఆచరణ పెట్టి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలపై ఉద్యమం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వారి ధాన్యం త్వరగా కొనుగోలు చేయాలి.

## జగిత్యాల - కరీంనగర్ రహదారి పై రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న రైతులు

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 16: జగిత్యాల – కరీంనగర్ ప్రధాన రహదారిపై ఆదివారం రైతులు వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించినా రోజుల తరబడి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆరోపించారు. దీనితో రహదారిపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైతులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు.

# CMRF చెక్కులు పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ !!



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో ఇచ్చోడ మండలంలోని అడిగాం k గ్రామానికి చెందిన ఉషన్న గారికి 29,500 రూపాయలు మరియు ఇచ్చోడ రంజినపూర్ గ్రామానికి చెందిన జవేరియా బేగమ్ గారికి 15,000 రూపాయల చెక్కులను వారికి అందించారు వీరితో పాటు గాడ్గే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లపాటు రైతుల పడుతున్న సమస్యకు పరిష్కారం ఎమ్మెల్యే పాయల్ శంకర్

## గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తిరిగిన పని కాలేదు అని రైతుల ఆవేదన



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జైనథ్ మండలం కాప్రి గ్రామంలోనీ రైతులు పదేళ్లపాటు రైతులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం కాప్రి గ్రామంలో వాగులో ఉన్నటువంటి, కెనాల్ లో ఉన్నటువంటి నీరు కు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి నీటిని విడుదల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి....... హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. జైనత్ మండలం కాప్రి రైతులు వాగులో, కెనాల్ లో ఉన్నటువంటి నీటికి విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేస్తే వాటిని వాడుకొని వ్యవసాయానికి ఉపయోగించుకుంటామంటే, 10 పదేళ్లు పాటు డీడీలు కట్టి తిరిగిన, అధికారుల చుట్టూ తిరిగిన ఆ రైతులు పడ్డట్టు కష్టాలు అంతా ఇంతా కాదఅన్నారు. ఆ 55 మంది రైతులు పడుతున్నటువంటి కష్టాలు బాధలు చూసి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురావడం జరిగింది అన్నారు. కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఐదు ట్రాన్స్ఫార్మర్లు తో పాటు వందల కొద్ది కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జైనథ్ మండలం కాఫీ రైతులకు మంచి జరగడం జరిగిందన్నారు. ఇప్పుడు అర్హతలు ఎంతో సంతోషంగా వ్యవసాయం చేసుకోవడం జరుగుతుందన్నారు. అలానే పంట చేన్లో వెళ్లేందుకు రోడ్లు సౌకర్యం లేదని వచ్చే బడ్జెట్ సమావేశంలో సమావేశంలో ఆలోచన చేసి ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ప్రతి చేనులో నీళ్ల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. రైతులకు కరెంటు ఇవ్వాలని ప్రత్యేకంగా అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు రైతుల తరపున తెలియజేశారు.

# డబుల్ బెడ్రూం పథకం రాజకీయంగా ఆర్థికంగా ఏటిఎంగా మారింది

మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరికి కుట్ర..

3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు..

ఒక్కో వార్డులో సుమారు 200 నూకపల్లి డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు..

ఓటు చోరీ నీ అరికట్టాల్సిన బాధ్యత జిల్లా అధికారుల పై ఉంది

లబ్ధిదారుల తాత్కాలిక నివాసం ఉంటున్న వార్డులో ఉన్న ఓటర్ లిస్ట్ నుండి తొలగించి నూకపల్లి ఓటరు లిస్ట్ లో చేర్చాలి..

లబ్ధిదారులు ఇళ్లలో చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

అర్హులకు ఇల్లు కేటాయించాలి. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.







జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 16: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉందిఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి, లే ఔట్ తో ఇల్లు మంజూరు చేసినారు. ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పథకం తెర పైకి తీసుకు వచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇందిరమ్మ లబ్ధదారులు కాకుండా 3500 మంది లబ్ధిదారులను గుర్తించి, ఇల్లు కేటాయించారు. మౌలిక వసతులు కల్పించకుండా రాజకీయ లబ్ధి కోసం ఇల్లు కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ. 14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ. 18 కోట్లు కేటాయించారు. మౌలిక వసతుల కల్పన అనంతరం కూడా లబ్ధిదారులు ఇళ్లలో చేరలేదు. జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు. లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.. లబ్ధిదారులు ఇళ్లలో చేరకపోవటానికి ఇల్లు నిర్మాణ నాణ్యత ప్రమాణాలు లోపించి ఉండాలి..లబ్ధిదారుల అర్హత ప్రశ్నార్థకం అయి ఉండాలి. ఇల్లు లేని వారు సుమారు 50 శాతం ఇళ్ల లో చేరారు. నిర్మాణం పూర్తి చేసి, కేటాయించనీ ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయి.. ప్రజాపాలనలో విజ్ఞప్తి..ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు. 3500 మందికి కేటాయించిన ఇళ్లలో వెంటనే చేరాలి.

# తొలగనున్న తరోడ బ్రిడ్జి వద్ద రాకపోకల ఇబ్బందులు

## 12 కోట్లతో నిర్మించే వంతెన నిర్మాణానికి ఎంపీ ఎమ్మెల్యేల భూమిపూజ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలు గత కొన్నిల్లుగా తరోడ వంతెన వద్ద పడుతున్న రాకపోకల ఇబ్బందులు ఎట్టకేలకు తొలగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న నూతన బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ 12 కోట్లతో నిర్మించే తరోడ బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తరోడా పాత వంతెన బీటలు వారి కూల్చివేయాగ, అదే స్థానంలో పూర్తి కేంద్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లతో నూతన వంతెన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇన్ని సంవత్సరాలు ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా వంతెన నిర్మాణ పనులు ఆలస్యంగా మొదలు పెట్టాల్సి వచ్చిందని. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు భవిష్యత్తులో ఈ జాతీయ రహదారిని ఫోర్ లైన్ రహదారిగా మార్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ నూతన వంతెన నిర్మాణ పనులు రానున్న మే మాసంలోగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు.. గజానంద్.. కరుణాకర్ రెడ్డి. విజయ్ అశోక్ రెడ్డి సన్నీ రాజు. అధికారులు పాల్గొన్నారు

# బుద్ధ విహార్ ప్రాంగణంలో తొలిసారిగా జాడే పరివార్ పెళ్లి

## బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి -జాడే లక్ష్మణ్ .



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ భైంసా పట్టణంలోని బుద్ధ విహార్ (టెక్డి) ప్రాంగణంలో మెట్ట మొదటిసారిగా నిగ్వ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుడు, ప్రశ్నించే గొంతు జాడే లక్ష్మణ్ తో, దేగాం గ్రామానికి చెందిన పుగ్లె విద్యషిలకు ఈ నెల 13న వివాహం జరిగింది. ఈ బుద్ధ విహార్ లో మొట్ట మొదటి పెళ్ళికాగ, ఈ సందర్భంగా బుద్ధ విహార్ నిర్మాణం కొరకు రూ. 10 వేలు విరాళంగా విహార్ టీం సభ్యులకు అందచేశారు. దీంతో విహార్ టీం సభ్యులు నూతన వధూవరులకు బుద్ధుడు,అంబేద్కర్, చిత్రపటాలు అందచేసి జై భీమ్ లు తెలియజేశారు. అలాగే ఈ అవకాశం కల్పించిన బుద్ధ విహార్ కమిటి సభ్యులకు జాడే లక్ష్మణ్ కుటుంబ సభ్యులు, మరియు పుగ్లె పరివార్ కుటుంబ సభ్యులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ, నూతన వధూవరుల దంపతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ కు భారీ స్పందన - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

3538 కేసుల పరిష్కారం.

300 ఎఫ్ఐఆర్,577 ఈ పెట్టి, 2661 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం.

16 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ 1,25,853/- తిరిగి అందజేత.

లోక్ అదాలత్ విజయానికి కృషిచేసిన సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.

లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయ సేవా అధికార సంస్థకు ప్రత్యేక అభినందనలు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నవంబర్ 15న జరిగిన ప్రత్యేక జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 3538 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 300 పరిష్కరించగా, 577 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2661 ఉండగా వాటికి రూ 26,61,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 57 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 10,50,880/- ఉత్తర్వులు వచ్చినట్టు, వచ్చిన వాటిలో డబ్బులో రూ 1,25,853/- తిరిగి వారి అకౌంట్లో జమ అయినట్టు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీసు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, ఎస్ఐలు నరేష్, హకీం, సిబ్బంది వెంకటమ్మ, సుభాష్ యాదవ్, శ్రీనివాస్, లఖన్, వినోద్ సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయి : జువ్వాడి కృష్ణారావు




సమావేశంలో మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 16: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ, క్రీడలు దేహదారుఢ్యంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న కోకో పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారుల కోటాను త్వరలోనే భర్తీ చేసే ఆలోచనతో ఉందని కృష్ణారావు తెలిపారు.

# కోరుట్ల పోలీసు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ నవంబర్ 16: జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయిలాపూర్ గ్రామంలో శనివారంగంజాయి, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొరుట్ల సీఐ సురేష్ బాబు,ఎస్ఐ రామచంద్రంమాట్లాడుతూ డ్రగ్స్‌వల్లకలిగే నష్టాలను,చట్టం ప్రకారం శిక్షలను వివరించారు. యువతను మంచి అలవాట్ల వైపు మళ్ళాలని, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

**అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి**
**డబ్బు పై అత్యాశ, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని ఆశలు చూపి సైబర్ నేరగాళ్ల మోసాలు.**
**ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, ఏఐ మార్ఫింగ్, ఎలాంటి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి.**
**ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హావర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు. పాత రెండు రూపాయల నోటుకు 32 లక్షలు ఇస్తామని తలమడుగు చెందిన ఫేస్బుక్ నందు చూసిన ప్రకటనతో సైబర్ నేరగాళ్ల చేతిలో దాదాపు 39000 వేల


అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రూపాయలను మోసపోవడం జరిగింది. ఆన్లైన్ నందు దినసరి మందులు టాబ్లెట్లకై వెతకగా గుర్తుతెలియని వ్యక్తి నుండి ఫోన్ వచ్చి ఆర్డర్ తీసుకుని దాదాపు బాధితుని వద్ద నుండి 43 వేల రూపాయలను తస్కరించడం జరిగింది.

ఉట్నూరు మండలంలోని ఒక యువతకి టాటా కంపెనీ నుండి ఉద్యోగం వచ్చిందని ఫోన్ ద్వారా తెలియజేసి మహిళ వద్దనుండి ఓపెనింగ్ ఫీ అని తెలియజేసి 6000 రూపాయలను సైబర్ నేరగాళ్లు తిరస్కరించడం జరిగింది.

ట్రాఫిక్ ఈ చలాన్ పేరుతో చలామణిలో ఉన్న ఒక నకిలీ అప్లికేషన్ ద్వారా బాధితుడు 21 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

## న్యాయ విజ్ఞాన సదస్సులో 99 కేసులు పరిష్కారం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 16:జగిత్యాల జిల్లా మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. దీర్ఘకాలిక కేసులను రాజీ చేసుకోవడం ఉత్తమ మార్గమని, కక్షిదారుల్లో వస్తున్న మార్పు అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 99 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్ కుమార్ మరియుబార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్ 1861 కేసుల పరిష్కారం. జిల్లా ఎస్పీ: అశోక్ కుమార్


జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 16:జిల్లాలో స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్లో ఉన్న 1861 కేసులను ఇరు వర్గాల సమ్మతితో పరిష్కరించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో నమోదైన 66 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులు కోల్పోయిన రూ.20 లక్షలను బ్యాంకుల సహకారం, టెక్నికల్ ట్రాకింగ్, వేగవంతమైన ఫ్రీజింగ్ చర్యలతో తిరిగి రీఫండ్ చేయించామని వివరించారు. రాజీమార్గమే రాజమార్గమని ఎస్పీ వ్యాఖ్యానించారు.

## అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు .2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

## అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

## శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com